జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ నాయకులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, అమంజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ నివాళులర్పించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి నమస్కరించారు. అనంతరం మౌనం పాటించి నివాళులర్పించారు. జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్మరించారు.

మోకాళ్లపై అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడి కొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు శుక్రవారం మోకాళ్ళపై నిరసన దీక్షలు చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. తాము గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. తమ హక్కులను మాత్రమే అడుగుతున్నామని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.జగన్, షేక్ రిజ్వానా పాల్గొన్నారు.

అంగన్‌వాడీల మానవహారం, నిరసన

విశాలాంధ్ర-పొన్నూరు : న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో పొన్నూరు అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం మానవహారం ప్రదర్శన గావించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి హామీలు నెరవేర్చేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. మండల సీఐటీయూ నాయకుడు నిమ్మకూరు రమేష్, అంగన్‌వాడీ నాయకులు డీపీ విజయలక్ష్మి, సుకన్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతిని పురస్కరించుకొని తెనాలి పట్టణంలో అలంకార్ టాకీస్ సెంటర్‌లో గల అమరజీవి కాంస్యవిగ్రహానికి పట్టణ ప్రముఖులు, నాయకులు, ఆర్యవైశ్య సంస్థలు, ప్రజలు పాల్గొని అమరజీవిని స్మరించుకొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెన్నుచూపని ఆయన దీక్ష పట్టుదల భావితరాలకు మార్గదర్శకం అన్నారు. నేటి తరం యువతన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో అనేక సంస్థల ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

4వ రోజు అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర, తెనాలి : అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. శుక్రవారం అంగన్‌వాడి కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి సమ్మె స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సమ్మె చేయాల్సిన అవశ్యకతను నాయ కులు వివరించారు. ఎల్.ఐ.సి. నాయకులు వి.ఫణీంద్ర, కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ యూనిట్ నాయకులతో చర్చలు జరిగి సమ్మెను విరమింపజేయాలని కోరారు. శిశువులకు, గర్భిణీలకు నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం విచారకరమన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్బంద చర్యలకు పాల్పడుట సరికాదన్నారు. ముఖ్యమంత్రి యిచ్చిన మాట నిలబెట్టుకోవాలని, అణచివేత చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. ధర్నాలో ఎ.వి.వి. కుమారి, రంగ, పుష్ప, చంద్రకళ, హైమావతి, ఎలిబెజ్ రాణి, జ్యోతి, రమాదేవి, అనూరాధ, పావని తదితరులు పాల్గొన్నారు.

సుప్రసిద్ధ కవి సోమేపల్లికి నివాళి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మంచి మనిషిగా, మానవతా వాదిగా, ప్రగతిశీల భావాలు కలిగిన రచయితగా, నీతి, నిజాయితీలతో ఉద్యోగాన్ని నిర్వహించిన ఉత్తమ అధికారిగా సోమేపల్లి వెంకట సుబ్బయ్య ఎప్పటికీ ప్రజల మనస్సుల్లో నిలిచిపోతారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. గుంటూరు రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం తొలి అధ్యక్షులుగా అనేక సాహితీ సమ్మేళనాలు నిర్వహించి గుంటూరును సాహిత్య కేంద్రంగా తీర్చిదిద్దిన ఉద్యమ శీలి వెంకట సుబ్బయ్య అని ప్రశంసించారు. సౌమ్యులు, సాహితీ పోషకులు, హిందీ, తెలుగులలో ఎన్నో రచనలు చేసిన కవి సోమేపల్ల వెంకట సుబ్బయ్య మరణం సాహిత్య లోకానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తంచేశారు. కవులను ప్రోత్సహించటం, కవులకు, సాహిత్య సభలకు ఆర్థిక సహకారం అందించటం చేసేవారని, వారి మృతి కవిలోకానికి తీరని లోటు అని అన్నారు. గుంటూరు చైతన్యపురిలోని వారి స్వగృహానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బిల్లుల జాప్యాన్ని నివారించండి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన జాప్యాన్ని నివారించి, బిల్లులు వెంటనే ఆమోదం పొందేలా చూడాలని ఎస్టీయూ జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎ.కిరణ్ కుమార్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా వైద్య సదుపాయం కల్పించడానికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక గది, ఓపీ సౌకర్యం, మైనర్ ఆపరేషన్లు, అవసరమైన చోట ప్రత్యేక వైద్య నిపుణులచే పరీక్షలు, దీర్ఘకాలిక వ్యాధులకు ఉచిత మందులు తదితర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సూపరింటెండెంట్ గురు, శుక్ర, శనివారాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లచే ఒక సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత వైద్య సేవలు అందేలా సమావేశంలో చర్చిద్దామని తెలియజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగుల స్పందనకు 33 ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మాసం మూడవ శుక్రవారం జరిగే స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను కోరారు. కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాజ కుమారి, డీఆర్ఓ కే.చంద్ర శేఖర రావుతో కలసి ప్రభుత్వ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నుండి 33 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను వచ్చే స్పందన కార్యక్రమం లోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను కోరారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పురప్రజలకు చేరువలో 'పుస్తక పండుగ'

- కొనసాగుతున్న విశాలాంధ్ర పుస్తక మహోత్సవం
- బాలల సాహిత్యం నుంచి భారతం వరకు
- అందుబాటులో ప్రముఖ రచనలు, గ్రంథాలు
- ప్రతి పుస్తకం కొనుగోలుపై 10 శాతం రిబేటు

విశాలాంధ్ర-గుంటూరు : నగరంతో పాటు పరిసర ప్రాంత పుస్తక ప్రియుల కోసం విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జిసెంటర్‌లోని ఏఎల్‌బీఈడీ కళాశాల ఆవరణలో 23వ పుస్తక మహోత్సవం(పుస్తక ప్రదర్శన) ఏర్పాటు చేశారు. ఈ మహో త్సవం నగర ప్రజలకు పుస్తక విందును అందించనుంది. పెద్దలతో పాటు పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఈ పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ నెల 10వ తేదిన ప్రారంభమైన పుస్తక మహోత్సవం 31వ తేది వరకు కొనసాగుతుంది. 40 రకాల ప్రచురణ సంస్థలు ప్రచురిం చిన 20 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఆర్‌కే నారాయణ్, కుశ్వంత్ సింగ్, మహాత్మా గాంధీ, నెహ్రూ రచన లతో పాటు గురజాడ, శ్రీశ్రీ నుంచి నేటి యువ రచయితల దాకా ప్రఖ్యాత రచయితల రచ నలు, ఆధ్యాత్మిక, వాస్తు, శాస్త్ర గ్రంథాలయాలతో పాటు, వైద్య, ఆరోగ్య, పాపులర్ సైన్స్ గ్రంథాలను అందుబాటులోకి తెచ్చారు. విద్యా ర్థుల కోసం అన్ని రకాల కాంపిటేటివ్, గ్రామర్, రిఫరెన్స్ బుక్స్, తెలుగు అకా డమీ టెక్ట్స్ బుక్స్, 100 రకాల డిక్షన రీలు కూడా ప్రదర్శనలో ఉంచారు. బాలల సాహిత్యం నుంచి భారతం వరకు, ఫిక్షన్ నుంచి ఫిలాసఫీ వరకు వేలాది రకాల పుస్తకాల విందు ఈ పుస్తక మహోత్సవంలో ఏర్పాటు చేశారు. రూ.20 నుంచి రూ.1500ల వరకు విలువ కలిగిన పుస్తకాలు ఇక్కడ దొరుకనున్నాయి. ప్రతి పుస్తకం కొనుగోలుపై 10 శాతం రిబేటు ఇస్తున్నారు.

పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలి: ఎం.మల్లిఖార్జునరావు, మేనేజర్

విశాలాంధ్ర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ పుస్తక ప్రియులకు అవసరమైన పుస్తకాల కొనుగోలుకు సహకరిస్తున్నారు. పుస్తక మహోత్సవం సందర్భంగా అరసం ఆధ్వర్యంలో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు, పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాము. పుస్తక ప్రియులందరూ కూడా ఈ మహోత్సవానికి విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలి.

పొట్టి శ్రీరాములు ఆశయాలు ముందుకు తీసుకెళ్లదాం

విశాలాంధ్ర-గుంటూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హిందూ కాలేజ్ కూడలిలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరిలతో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయులు ఎంతోమందిలో మనందరికీ ఎప్పటికీ స్ఫూర్తిగా ఉండే కొంతమంది మహనీయులలో అపొట్టి శ్రీరాములు ముందు వరుసలో ఉంటారన్నారు. తెలుగు ప్రజలందరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖర రావు, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో..

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరామలు వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫిరోజ్, తాడివాక సుబ్బారావు, యనమాల ప్రకాష్, నిశంకరరావు అమర్నాథ్, ఎద్దల రామేష్, కొండెపు శేఖర్, మహమ్మద్ సీఫ్, పోతురాజు చంద్రశేఖర్, బీరం వెంకటేశ్వరరావు, సోము బాలయ్య, రామారావు, తుమ్మల బసవయ్య, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మాన్ ఆధ్వర్యంలో..

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్, కృష్ణ, పార్టీ నగర ఉపాధ్యక్షులు సయ్యద్ జాని గోల్డ్, నగర ప్రధాన కార్యదర్శి మల్లవరపు చిన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో పంట నష్టపోయిన రైతులు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సంప్రదించి నష్టం వివరాలను తెలియజేయాలని మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు గాయం శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. నగరంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుఫాను వలన జరిగిన పంట దిగుబడి నష్టం 33 శాతం కన్నా అధికంగా ఉంటే ప్రభుత్వం పెట్టుబడి సాయం క్రింద పరిహారం చెల్లిస్తుందని చెప్పారు. ఈదురు గాలుల తీవ్రతకు మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో వరి, మినుము, అరటి తదితర పంటలు నీట మునిగి, నేలకొరిగాయని అన్నారు. మంగళగిరి మండలంలో 6,830 ఎకరాల వ్యవసాయ పంటలు, తాడేపల్లి మండలంలో 1,710 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు చెప్పారు. ఆర్బీకే సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల వద్దకు వెళ్లి పంట నష్టాన్ని నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ నెల 18వ తేదీ లోపు పంట నష్టం నమోదు ప్రక్రియ పూర్తవుతుందని, 18 నుంచి 22 వరకు నష్టపోయిన రైతులు జాబితా ఆర్బీకే కేంద్రాల్లో, గ్రామ సచివాలయాల్లో బహిరంగంగా ప్రదర్శిస్తారని తెలిపారు. గ్రామ సభల్లోనూ పంట నష్టపోయిన రైతుల జాబితాను చదివి వినిపిస్తారన్నారు. పంట నష్టపోయిన రైతులు అప్రమత్తంగా ఉండి జాప్యం లేకుండా వివరాలను తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

యువగళం బహిరంగ సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ పాలనకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' పై ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోంది. రానున్న ఎన్నికల్లో టీడీపీ 160 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని టీడీపీ నేతలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో పనిచేసి వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 20న భోగాపురం మండలంలో నిర్వహించనున్న యువగళాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దాడులు, దమనకాండలు, హత్యలు, అత్యాచారాలు, కూల్చివేతలు, కక్షసాధింపులతోనే వైసీపీ పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిసిలకులు సింహాద్రి కనకాచారి తదితరులు హాజరయ్యారు.

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాడంబర జీవనం, దీక్ష, పట్టుదల, ప్రాణత్యాగం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఎప్పటికి ఆదర్శప్రాయమని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో డీఆర్ఓ చంద్ర శేఖర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకర్ రెడ్డి, డిఆర్‌డిఏ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర-మంగళగిరి: అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం మంగళగిరిలో అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. సమ్మె శిబిరానికి వందలాదిమంది అంగన్వాడీలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్ మాట్లాడుతూ అంగన్వాడీల ఆందోళనలను అణిచివేయడానికి ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. బెదిరించడం ప్రభుత్వాలు అలవాడని వాటిని ఎదుర్కోవడం అంగన్వాడీలకు తెలుసునని అన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలను అంగన్వాడీలు మార్చి వేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం బెదిరింపులకు పోకుండా వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చేంగాయా, వై కమలాకర్, టి శ్రీరాములు, బాలాజీ, హేమలత, రుక్మిణి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మేడా రామకృష్ణ

విశాలాంధ్ర-తాడికొండ : టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. 2019లో అలవి కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గిరిజనులను ముంచారని, వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని అన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి గిరిజనులు, గిరిజన సంఘాలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచేందుకు ముందుకు వస్తున్నారని, త్వరలో ఒక వేదికను ఏర్పాటు చేస్తామని మీరు ఆ సమావేశానికి తప్పనిసరిగా రావాలని త్వరలో తేదీని ప్రకటిస్తామని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించినట్లు రామకృష్ణ తెలిపారు.

ఎమ్మెల్యే గిరిధర్‌కు ఆర్యవైశ్యుల సంఘీభావ ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కు న్యాయం చేయాలంటూ మార్కెట్ సెంటర్‌లోని హిందూ కాలేజీ కూడలి వద్ద ఆర్యవైశ్యుల సంఘీభావ ప్రదర్శన శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున తమ నిరసనను తెలియజేశారు. అలాగే మానవ హారం చేపట్టారు. అనంతరం ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మద్దాళి గిరిధర్‌ను కాదని చిలకలూరిపేట ఎమ్మెల్యే, మంత్రి విడదల రజినీని నియమించడం సరైంది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ మారి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి గిరిధర్ కృషి చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మద్దాళి గిరిధర్‌ను కాదని వేరేవారికి సీటు కల్పించడం భావ్యం కాదని, దివంగత రాజశేఖర్‌రెడ్డి రాజకీయంగా ఆర్యవైశ్యులకు ఎటువంటి ప్రధాన్యత ఇచ్చారో అటువంటి రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి మద్దాళి గిరిధర్‌కు పశ్చిమ నియోజకవర్గ సీటు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిధర్‌కు సీటు ఇవ్వకపోతే ఆర్యవైశ్యుల ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందని హెచ్చరించారు. గిరిధర్‌కు సీటు ఇవ్వకపోతే రానున్న రోజుల్లో తమ భవిష్యత్ కార్యాచరణ చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. పశ్చిమ నియోజకవర్గ సీటు కేటాయింపు గురించి సీఎం వైఎస్ జగన్ ఒకసారి పునరాలోచించి మద్దాళి గిరిధర్‌కు న్యాయం చేయాలని కోరారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్యులు కూడలిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం

విశాలాంధ్ర-తాడేపల్లి : తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం నాయ కులు హాజరై అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీల పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. అంగన్ వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి రెండు సంవత్సరములు గడుస్తున్న ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణకు మించిన వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి, పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, దొంత కోటేశ్వరరావు, సీపీఎం నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, దారా దాసు, అద్దంకి మురళి, బెజ్జం రామకృష్ణారావు(ఆర్కే), మేకా పుల్లారెడ్డి, కేళి వెంకటేశ్వరరావు, దర్శి హరికృష్ణ, కంభం సాయిచంద్, ఇట్టా భాస్కర్, బీసీ సెల్ గోలి శౌరి, కాకుమాను కుమార్, బండి వెంకన్న, జనసేన మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తుళ్లూరులో: జిల్లాలో చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొడుతున్నారు. అంత దూరం వెళ్ళకూడదని చెబుతున్నాను.. మీరు సమ్మె చేసుకోండి.. కానీ కేంద్రాలను తెరవండని.. సీడీపీవో ప్రసూన అనడంతో అంగన్‌వాడీలు, సహాయకులు ససేమిరా అన్నారు. రాజధాని ప్రాంతం తుళ్లూరులోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీల వద్దకు శుక్రవారం సీడీపీవో వచ్చారు. యూనియన్ వారితో మాట్లాడుకొని కేంద్రాలను యధావిధిగా తెరవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికారులకు ఎన్నోమార్లు విజ్ఞప్తి చేశామని, ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీలు తేల్చి చెప్పారు. సీఐటీయూ రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ,సమస్యలు పరిష్కరించకుండా రౌడీయిజం లాగా తాళాలు పగలగొట్టడం ఏమిటని ప్రశ్నించారు. సమ్మె ఆగదని స్పష్టం చేశారు. సమ్మెకు జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ జరిపారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-మేడికొండూరు : మండలంలోని తురకపాలెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండీ ఖాసిం శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మూల్యాంకనం చేసిన సమ్మె టువ్ అసెస్‌మెంట్ పరీక్షా పత్రాలను విద్యార్థులకు ఇచ్చి శనివారం తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేసి 'సెల్ఫీ విత్ టాపర్స్' కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అమ్మ ఒడి అర్హులకు విద్యార్థుల హాజరు కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.లక్ష్మీ జ్వాల, అజీజ్, ఆయేషా, జాస్మిన్ పాల్గొన్నారు.

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రధానంగా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని శుక్రవారం మంగళగిరిలో విడుదల చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి భారతీయ పౌరుడికి వృద్ధాప్య, వికలాంగుల, వితంతువులకు పెన్షన్లను అందజేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఉచితంగా రుణమాఫీ చేయటం జరుగుతుందన్నారు. అకాల మరణం చెందిన ప్రతి మనిషికి రూ.10 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, గ్యాస్ సిలిండర్ ఖరీదు ఒకటి రూ.350లు చేసి ఏడాదికి 12 సిలిండర్లు అందిస్తామని, మహిళలకు బస్సు, రైలు ప్రయాణం కల్పించడం, రైతులకు రైతు భరోసా తీసివేసి వడ్డీలేని రుణాలను అందించటం, చదువుకున్న యువతీ, యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రతి జిల్లాలో కేంద్రం ఏర్పాటు చేయటం, పేద ప్రజలందరికీ ఉచితంగా వైద్యాన్ని అందించటంతోపాటు ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయటం జరుగుతుందని మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు జలీల్ తెలిపారు.

బాక్సింగ్ పోటీలకు వెల్లలూరు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ తెలిపారు. విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు 44 కేజీల విభాగంలో పి.మానసకు సిల్వర్ మెడల్, 46 కేజీల విభాగంలో పి.కీర్తికు కాంస్య మెడల్, 57 కేజీల విభాగంలో కె.జీవితకు సిల్వర్ మెడల్, 70 కేజీల విభాగంలో పి.శిరీషకు సిల్వర్ మెడల్, 70 కేజీల విభాగంలో వై.శ్రావణికు బంగారు పతకం సాధించడంతోపాటు వై.శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు జాతీయ స్థాయికి ఎంపికైన శ్రావణిను అభినందన సత్కార కార్యక్రమం శుక్రవారం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వెల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో సర్వతోన్ముఖాభివృద్ధి సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు ఎంఎం ఖుద్దూస్, ఫిజికల్ డైరెక్టర్ దాసరి సరళ దేవి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు బాసటగా జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం భవిష్యత్ తరాలకు బాసటగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి'అనే కార్యక్రమంలో నియోజకవర్గంలోని 8వ వార్డు, 11వ వార్డు, 13వ వార్డు, 15వ వార్డులలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబంలో ఉండే పిల్లలకు జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పలు రకాల పథకాలను తీసుకొచ్చి విద్యార్థుల దశ దిశ మార్చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంట భీమా, వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు ఇచ్చి రైతు కుటుంబాల్లో చిరునవ్వు వెలిగించారని ఆమె అన్నారు. గత ప్రభుత్వం ఆరు వందలు హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యిర్రి ధనలక్ష్మి, రామనబోయిన అజయ్ యాదవ్, అబిద్, సంకూరి శ్రీనివాస్, మల్లవరపు రమ్య, వైసీపీ నాయకులు అగ్గిపెట్టి రాజు, చిలకా రమేష్, తోట ఆంజనేయులు, రవిరాజ్, దాస్, యిర్రి సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

Dispute/ACP No. 263 of 2022

Between:
Sri Sai ANJANA Chit Funds India Pvt Ltd Vijayawada Branch, rep. by It's Foreman Nampally Chandra Sekhar Son of Venkanna - DISPUTANT

AND

Friends Shoe Mart, Rep by its Prop. Machipalli Guravaiah and others - OPPONENTS

To,
1) **Friends Shoe Mart,** Son of Bala Guravaiah, R/o. D.No. 12-1252, 12th Line, Mahanadu, Tadepalli, Guntur District. **(Opponent No.1)**
2) **Machipalli Balaraju,** Son of Bala Guravaiah, R/o. D.No. 12-1252, 12th Line, Mahanadu, Tadepalli, Guntur District . **(Opponent No.2)**
(Opponent No.1 & 2)

Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **22-12-2023** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-12-2023 at 10-30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

T. Anjaneyulu, Advocate, Satyanarayanapuram, Vijayawada-11.
Date of Adjournment: 22-12-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/Dispute No. 50 of 2023

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/ Manager Kancharla Ravi Prasad, Son of Koteswara Rao. - DISPUTANT

AND

Shaik Dastagiri and others - OPPONENTS

To,
1. **Shaik Dastagiri,** S/o. Shaik Saida, Resident of D.No.7- 17-316/10, Sri Nagar, 7/7 Guntur. **(Opponent No. 1)**
2. **Gunti Ram Prasad,** S/o. G Venkata Rao, Resident of D.No.11- 440, East Christian Peta, Chilakaluripeta, Guntur District. **(Opponent No. 2)**
3. **Annaladasu Subba Rao,** S/o. Jesu Ratnam, Resident of D.No. 33-3/3, Sanjeeva Nagar, Chilakaluripeta, Guntur. District. **(Opponent No. 4)**
Opponents No. 1,2 and 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **22-12-2023** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-12-2023 at 10-30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

A. Prasoon Kumar, Advocate, 25-104, F2, Sri Chakra Apartments, Yanamalakuduru, Vijayawada-7.
Date of Adjournment: 22-12-2023

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-వినుకొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నివాళులర్పించారు. నియోజకవర్గ స్థాయి నాయకులు డా. దస్తగిరి షకీలా, రెడ్డి నగేష్ , యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎం.పి.పి. పగడాల వెంకట రామిరెడ్డి, ఎం.ఎస్. కె. భాష, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: ఆంధ్ర రాష్ట్ర సాధకుడు, తెలుగు జాతి ముద్దు బిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం వినుకొండ నియోజకవర్గం టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్ ఖాన్ మరియు పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కొరకు తన ప్రాణాలనే త్యాగం చేశారని చెప్పారు. వారి కృషి వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. టిడిపి నాయకులు సౌదాగర్ జానీ భాష, పువాడ కృష్ణ ,పువ్వాడ నాగేశ్వరరావు ,కురిచేడు నాగేశ్వరరావు, నరసింహారావు, తుమ్మంద్ర మణికంత, దేశ శివ, ఇతరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మక్కెన అధ్వర్యంలో.....

పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలు ఆయన త్యాగాన్ని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరచిపోకూడదంటూ అలానే ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు మక్కెన మల్లికార్జున రావు అన్నారు. వినుకొండ పాత మార్కెట్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్స్ ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలసి మక్కెన మల్లికార్జునరావు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేస్తూ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన మహనీయుడు శ్రీరాములు అంటూ మక్కెన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని గిరి రెడ్డి , వెంకటరత్నం, గుడివాడ గురునాథం, నాగూర్ భాష, మస్తాన్ నాయక్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: అరుంధతి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు శుక్రవారం బియ్యం, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధులకు మా సంస్థ ద్వారా బియ్యం బ్రెడ్లు పండ్లు అందజేయడం మా కమిటీ వారికి చాలా సంతోషంగా ఉందన్నారు . మా కమిటీ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా మరెన్నో చేయటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, బోయలపల్లి చిన్న యోగయ్య, కట్టెంపూడి బర్న, గుంజర పున్నయ్య, అమృత పూడి కోటేశ్వరరావు, శిఖ కోటేశ్వరరావు, మనం బుడ్డయ్య, శిఖ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-కారంపూడి: పల్నాటి వీరారాధన ఉత్సవాలలో ప్రధానమైన రోజు కోడిపోరున మాచర్ల నియోజకవర్గ టిడిపిపార్టీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డికి పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. చింతపల్లి రోడ్డు నుండి అంకాళమ్మ దేవస్థానం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వీర్లఅంకాళమ్మ, చెన్నకేశవస్వామి, వీర్ల దేవాలయాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అవగాహన

విశాలాంధ్ర-కారంపూడి: ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరోగ్య సిబ్బందికి జిల్లా వైద్యాధికారి డా॥ బి రవి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21 వతేదీ నుండి సచివాలయ ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్యశ్రీ కార్డులు, బ్రోచర్స్‌ను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో వి హర్షవర్ధన్, వైద్యాధికారులు ఎం రమ్య, కె లక్ష్మీమౌనిక, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10-30 గంటలకు ఎజెండా అంశాలపై మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారని ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తగు సమాచారంతో తప్పక హాజరు కావాలని కోరారు.

వీర మహిళల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు....వీర మహిళల ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా శక్తి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కన్నా రజిని, పార్వతి నాయుడు, బిట్రగుంట మల్లికా ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి.....నియోజకవర్గం నలుమూలల నుండి హాజరైన వీర మహిళలందరికి,పట్టణ, మండల, గ్రామ నాయకులకు,ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించన ప్రతి ఒక్కరికీ.... శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వీర మహిళలు, పార్టీ నాయకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన ప్రదర్శన



విశాలాంధ్ర-ఫిరంగిపురం : అంగన్‌వాడీ వర్కర్స్ 4వ రోజు చేస్తున్న సమ్మె విజయవంతం జరిగింది. శుక్రవారం నల్ల చీరలతో తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, పి.రజిని, సీతారాఘవ, సీతామహాలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జనం కోరితే వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధం

డాక్టర్ నన్నపనేని సుధా

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వినుకొండ నియోజకవర్గం ప్రజలు కోరితే ఎన్నికల రణరంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేత డాక్టర్ నన్నపనేని సుధా అభిప్రాయం వ్యక్తం చేశారు. 2014లో జరిగిన శాసనసభ ఎన్నికలలో తొలిసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ నన్నపనేని సుధా సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే తన ఓటమికి సొంత పార్టీ నాయకులే కారణమంటూ ఎన్నికల అనంతరం కరాకండిగా సమీక్షించుకున్న సుధా ఈ విషయాన్ని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి ఆమె వినుకొండ నియోజకవర్గంలో క్రియాశీలక రాజకీయాలలో పాల్గొనకపోయినా వినుకొండపై ఆశ వదులుకోలేదు. ఆ తదుపరి డాక్టర్ సుధా తిరిగి వినుకొండ ప్రాంతంలో తన అనుయాయులతో సత్సంబంధాలు కలిగి ఉంటూ నియోజకవర్గ రాజకీయాలపై దృష్టి సాగిస్తూనే ఉన్నారు. కొంతమంది అనుచరులు, కార్యకర్తలు, నాయకుల ఇళ్లల్లో జరిగే కార్యక్రమాలకు డాక్టర్ సుధా తరచుగా హాజరవడం ద్వారా పరిచయాలను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహార శైలి పట్ల నచ్చని కొంతమంది వైసీపీ కార్యకర్తలతో పాటు ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకులు వినుకొండలో ప్రత్యామ్నాయ అభ్యర్థి ఎంపిక కోసం సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగా డాక్టర్ నన్నపనేని సుధాను తిరిగి వినుకొండ నుంచి పోటీ చేయించాలని ఆసక్తి కనుపరుస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్న డాక్టర్ సుధా వినుకొండ నియోజకవర్గంపై మరింతగా ప్రత్యేక దృష్టి సారిస్తూ వినుకొండకు రావడం, కొంతమంది అనుయాయులతో కలిసి రహస్య మంతనాలు చేయడం జరిగింది. ఇదే సందర్భంలో ఆమె తిరిగి వినుకొండ నుంచి పోటీ చేయమని అధిష్టానం ఆదేశిస్తే తాను సిద్ధంగా ఉన్నానంటూ ప్రకటించడం వినుకొండ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే అధిష్టానం బొల్లా బ్రహ్మనాయుడును కాదంటే తనకు టికెట్ వస్తుందేమోనని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ఆశతో ఎదురు చూస్తుండగా ఇప్పుడు సుధా పేరు ముందుకు రావడంతో వినుకొండ రాజకీయంలో వైసీపీ టికెట్ విషయంలో ఈ మూడు పేర్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇది ఇలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం డాక్టర్ నన్నపనేని సుధా, ఆమె భర్త లతీష్ రెడ్డి ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో కలిసి మాట్లాడటం, అది పత్రికల్లో రావడంతో సుధాకు టికెట్ రావడానికి మార్గం సుగమం అవుతుందని వినుకొండలోని సుధా వర్గీయులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఇటీవల మాచర్ల పట్టణంలో జరిగిన వరి కపూడిశల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయు డుతో పాటు మాజీ శాసనస భ్యులు మల్లికార్జునరావు అలాగే డాక్టర్ నన్నపనేని సుధా దంపతులు కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ సందర్భంలో డాక్టర్ సుధా భర్త లతీష్ రెడ్డితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నవ్వుతూ చనువుగా మాట్లాడారు. ఆ తదుపరి బొల్లా బ్రహ్మనాయుడు తనకు ఎదురుపడిన లతీష్ రెడ్డితో తనదైన శైలిలో వినుకొండ సీటు విషయమై వాదనకు దిగినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఆ సందర్భంలో అధిష్టానం ఆమోదం తెలిపితే వినుకొండ నుంచి కచ్చితంగా పోటీ చేసి తీరుతామంటూ లతీష్ రెడ్డి కూడా గొంతు పెంచినట్లుగా తెలుస్తుంది. ఈ సంఘటన తదుపరి మరింత పట్టుదలతో డాక్టర్ నన్నపనేని సుధా దంపతులు వినుకొండ సీటు విషయమై జగన్ వద్ద మరింత స్పష్టమైన హామీ పొందేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్న డాక్టర్ నన్నపనేని సుధా విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ జనం కోరుకుంటే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో మరోసారి కలిసి చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రయత్నం సఫలం అయితే అసమ్మతి నాయకులు సంఘటితమై ఆమెను ముందుకు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

కాపులంతా పార్టీకి అండగా ఉండాలి: పిన్నెల్లి

విశాలాంధ్ర-కారంపూడి: వైసీపీకి కాపులంతా అండగా నిలవాలని మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బస్టాండు సెంటర్‌లో ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని శుక్రవారం పిన్నెల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మోహనరంగాను హతమార్చినది టిడిపి అని అందరికి తెలుసన్నారు. రాజకీయ ఎదుగుదలకు మోహన్‌రంగా అడుగా ఉంటాడని భావించి అప్పటి టిడిపి ప్రభుత్వం హత్య చేయించిందన్నారు. కాపులకు రాజకీయ భవిష్యత్తును అందించింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వైసిపి పార్టీతో కాపులంతా నడవాలని ఆయన కోరారు. అనంతరం పల్నాటి వీరారాధన ఉత్సవాలలో ముఖ్యమైన రోజు కోడిపోరు. ఈ రోజున ఆనాటి యుద్దానికి దారి తీసిన కోడిపోరు ఘట్టాన్ని వీర్ల దేవాలయ ప్రాంగనం నందు నాటకీయంగా కోడిపందాలు వేశారు. బ్రహ్మనాయుడు కోడిని పిన్నెల్లి చేబూనారు. నాగమ్మ కోడిని మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహమణ్యం చేపట్టాడు. కోళ్ల పందెంలో బ్రహ్మనాయుడు కోడి ఓడిపోయినట్లుగా ప్రకటించారు. అనంతరం వీర్ల దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి అమల్లోకి తీసుకువచ్చిన భూహక్కు చట్టం వెంటనే రద్దు చేయాలని గురజాల బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులకు గైర్హాజరయ్యారు. స్థానిక కోర్టు ప్రాంగణం నుండి బ్రహ్మనాయుడు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నినదించారు. ఈ చట్టం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జానీ బాషా, న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కె.వి నాగార్జున, చితిరాల కోటేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి, కొంగర హరి సత్యనారాయణ, సురేష్, శ్యామలా దేవి తదితరులు పాల్గొన్నారు.

మాగులూరి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని కాశిపాడు గ్రామానికి చెందిన చిన్నంశెట్టి శివాజీ కుమారుడు మంజునాథ ఆపరేషన్ నిమిత్తం మాగులూరి ఫౌండేషన్ రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు. రెండు సంవత్సరాల మంజునాథ గుండె సంబంధి వారితో బాధపడుతున్నాడని తెలిసిన మాగులూరి భాను ప్రకాష్ ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం బయట ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుమర్తి ఆదినారాయణ, కొప్పు కోటయ్య, మద్దాలి సీతారామయ్య, గ్రామ పెద్దలు చపారపు ప్రకాష్ రెడ్డి, పడాల వీరారెడ్డి, వెలగా రమేష్, పడాల భాస్కర్ రెడ్డి, కల్లి వెంకటరెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: దుగ్గిరాలలో జరుగుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలతో అనేక పనులు చేయించుకుంటూ జీతం పెంచమని అడిగితే మాది కాదన్నట్లు ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. సంక్షేమ పథకాలు కూడా అమలు కాకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. అనేక రకాల యాప్‌లు పెడుతూ అంగన్‌వాడీలను తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చల్లా మరియదాసు, మంచికలపూడి, శివయ్య, జెట్టి బాలరాజు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె ఆగదు : రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: సమస్యల పరిష్కారం కోసం నాలుగవ రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు సమ్మెలో పాల్గొంటూ ప్రభుత్వంతో చర్చలు జరిపినా విఫలమైయ్యాయని, ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తిత్త అంశాలపై చర్చి జరిపి సమ్మెను విరమించుకోండి అని ప్రభుత్వం విజ్ఞప్తి చేయటం ఈ సమస్యకు పరిష్కారం కాదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ రూ.5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రాజకీయ వేధింపులు, కలెక్టర్ల తోటి సచివాలయం సిబ్బందిని మా యొక్క విధులలో చేయించే విధంగా వారిని ప్రోత్సహించినా గతంలో ఈ సమస్య మీద మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గుర్రాలతో తొక్కించుకొని లాటి దెబ్బలు తిని అరెస్టులు పాలనప్పటికీ తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడిన విషయం సుపరిచితమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి 12వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్వాడీల నిరవదిక సమ్మెను దృష్టిలో పెట్టుకొని వారిని చర్చలకు పిలిస్తే వారి యొక్క డిమాండ్లను అంగీకరించి సహకరించవలసిందిగా కాసా రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జే హెల్డా ఫ్లోరెన్స్, శోభ రాణి, సిఐటియు నాయకులు మెటల్డా, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి బాసటగా చిన్నారుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-శావల్యాపురం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు, అయాలు వారి సమస్యలు తీర్చాలని సమ్మెకు దిగటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బందితో ఏర్పాట్లు చేసింది. ఇందులో బాగంగా మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలను సచివాలయ సిబ్బంది శుక్రవారం నాడు అంగన్వాడీ కేంద్రాల వద్దకు వెళ్లి తాళాలు తీసే ప్రయత్నం చేయగా వారికి చేదు అనుభవం ఎదురైంది. మండలంలోని కారుమంచి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు బాసటగా చిన్నారుల తల్లిదండ్రులు, లబ్ధిదారులు నిలిచి కేంద్రాలను తెరవకుండా అడ్డుకున్నారు. కారుమంచి గ్రామంలో 5 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా ప్రతి చోట ఇదే పరిస్థితి నెలకొంది. వారి సమస్యలను పరిష్కరించి తాళాలు తీయాలని సచివాలయ ఉద్యోగులకు మహిళలు తెలిపారు. టీచర్లు లేకుండా మీరేం చేస్తారు వారికి అన్నం పెట్టరు, అలాగే చదువు చెప్పరు కదా అంటూ నిలదీశారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం మేము చేయవలసిన పనిని మమ్మల్ని చేసుకోనివ్వమని అడిగినా చిన్నారుల తల్లిదండ్రులు నిరాకరించడంతో సచివాలయ సిబ్బంది తిరిగి సచివాలయాలకు చేరుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు సచివాలయ ఉద్యోగులకు ఇవ్వడానికి టీచర్లు నిరాకరించడంతో ఎంపీడీవో సీతారామయ్యకు విషయం తెలిపి ఉద్యోగులు వెనుదిరిగారు.

ఘనంగా రాష్ట్ర విద్యార్థి యువసేన మహాసభ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని జాషువా కళాప్రాంగణంలో శుక్రవారం రాష్ట్ర విద్యార్థి యువసేన నియోజకవర్గ 2వ మహాసభ ఘనంగా నిర్వహించారు. సభను పట్టణ అధ్య క్షులు మన్నెం ఇజ్రాయిల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వ్యవ స్థాపక అధ్యక్షులు సంపెంగుల రవి కుమార్, న్యాయవాది విజయ్ దుగ్గేపోగు పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు రవి మాట్లాడుతూ నియోజకవర్గంలోని హాస్టల్స్ సమస్యలను, మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యా ర్థులు లీగల్ సెల్ కార్యదర్శి విజయ్ దుగ్గేపోగుకు వినతి పత్రం అందజేశారు. సమస్యలను స్థానిక శాసన సభ్యులకు తెలియజేసి, ప్రభుత్వం ద్వారా సమస్యలను తొలగించి విద్యార్థులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. మన్నెం ఇజ్రాయిల్ ,రోహిత్, ప్రపన్న ఏసు బాబు, అనిల్, మరియబాబు, శ్రీను, సురేష్‌పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన

విశాలాంధ్ర-గుంటూరు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ స్పష్టం చేశారు. కొల్లిపర మండలంలో అంగన్‌వాడీల వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి భూషణ కుమారి అధ్యక్షత వహించారు. పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 62 సంవత్సరములకు రిటైర్డ్ సర్వీసుతోపాటు బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు ఇచ్చి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ బిల్డింగ్‌లకు అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. జగన్‌మోహన్ రెడ్డి తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణలో వేతనాలు పెంచటంతో పాటు పీఆర్సీ, గ్రాడ్యూటీ వంటి సౌకర్యాలు కల్పించారని, వాటిని ఇక్కడ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులతో పాటు చల్లా మరియదాసు, చిలకలపూడి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలనా వ్యవస్థ గడప వద్దకు తెచ్చిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కారంపూడి రోడ్‌లో గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం వినుకొండ నియోజకవర్గ స్థాయి వాలంటీర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా వినుకొండ రూరల్ మండలంలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు, గృహసారథులు గ్రామ సచివాలయ కన్వీనర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, వాలంటీర్లకు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్‌లకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాలంటీర్ల చేసే సేవా కార్యక్రమాలు అనేకమని, కరోన సమయంలో వారు చేసిన సేవలు వర్ణనాతీతం అన్నారు. అలాగే వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వం అందజేసే పథకాలు ప్రజలకు ఇంకా చేరువ చేసేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమం అయిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో నాకు ఎంతో సహకరించి, త్వరితగతిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వినుకొండ నియోజకవర్గంలో పూర్తి చేసేందుకు సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వాలంటీర్లకు ఇద్దరు గృహ సారథులుగా నియమించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం వేసిన మరో ముందడుగే గృహ సారథులని అన్నారు. గృహ సారథులు కూడా ప్రభుత్వం పట్ల, పార్టీ పట్ల ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయ అభివృద్ధి కి ఈ గృహ సారథులకే ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పరిస్థితి చూసి అమరజీవి ఆత్మక్షోభిస్తూ ఉంటుంది : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, జగన్ దుర్మార్గ పాలన చూసి అమరజీవి ఆత్మ క్షోభిస్తూ ఉంటుందని, ఆయన ప్రాణాలు అర్పించి సాధించిన రాష్ట్ర విభజనే విషాదం అనుకుంటే జగన్ ఏలుబడిలో అంతకు మించిన రీతిలో అథోగతి పాలైందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులో బాధలు పడే రాష్ట్రం కోసమా తాను అంతగా పోరాడింది? ఆ మరణనిరాహార దీక్ష చేసి అసువులు బాసిందని అమరజీవి వాపోతూ ఉండొచ్చని ప్రత్తిపాటి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేట రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైసీపీకి తిరుగులేదని మరోసారి నిరూపించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించాలని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మండల రాజేష్ నాయుడు పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని... పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సమచిత న్యాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని.. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అన్యాయాలు, అరాచకాలు, అక్రమాలు ఇంటింటికి తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల వేణుగోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ పలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, దరియావలి, తలహాఖాన్, విడదల కమలేంద్ర, మస్తాన్ రావు, బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

3న కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం: వేల్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ ని జనవరి మూడోవ తేదీన ప్రారంభించనున్నట్లు శావల్యాపురం సొసైటీ అధ్యక్షులు నాగులపాటి చెన్నయ్య తెలిపారు. రెయిన్ ట్రీ పార్క్ లోని మంత్రి కార్యాలయంలో కాకాని గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం కలిసి కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సహకారంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. శావల్యాపురం సొసైటీ పరిధిలోని వేల్పూరు గ్రామంలో రూ.7 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన శీతల గిడ్డంగిని జనవరి 3వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ సీఈవో జాలాది నాగప్రసాద్ ఉన్నారు.

రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-దుర్గి : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన సేవలను ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ కొనియాడారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా డీబీఎస్ఎస్ఎస్, ఆర్యవైశ్య, బేడ బుడగ జంగం సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గి బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి ఆయన ఆశయాలు కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.శివప్రసాద్, అంగన్వాడీ సూపర్ వైజర్ నాగేంద్రమ్మ, పంచాయతీ సెక్రటరీ శివ, ఉపాధి, వెలుగు సిబ్బంది, డీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, ఆర్యవైశ్య యువజన సంఘం మండల అధ్యక్షులు కాసుల లక్ష్మీనారాయణ, బేడబుడగ జంగం రాష్ట్ర నాయకులు కప్పెర పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-దుర్గి : ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ అందజేయడంతో పాటు ఆయా పథకాలు అమల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు అన్నారు. ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ జీఎల్ఎన్ గుప్తా ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాకిరాల, జంగమహేశ్వరపాడు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన 17 రకాల సంక్షేమాభివృద్ధి పథకాలపై ప్రచార యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పథకాలు గురించి ప్రజలకు వివరించారు. పథకాలు పొందిన లబ్దిదారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం నాయకులు, అధికారులు, ప్రజలు సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఊరుబిండి అంజయ్య, శీలం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఏగయ్య, ఏఓ అమీర్ రెడ్డి, ఎపీఓ చినవెంకటేశ్వర్లు, డాక్టర్ శివరామకృష్ణ, అంగన్వాడీ సూపర్ వైజర్ నాగేంద్రమ్మ, బీజేపీ నాయకులు నాసరయ్య, సెక్రటరీ టి.కృష్ణ, సైదులు, సచివాలయ, ఉపాధి, ఆరోగ్య, అంగన్వాడీ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్లర్క్, సబ్ స్టాఫ్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు యూనియన్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ గుంటూరు వారు బ్యాంకుల్లో ఖాళీగా ఉన్నా క్లర్క్, సబ్ స్టాఫ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బెఫీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సాంబశివరావు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడమే కాకుండా సిబ్బంది సమస్యలు కూడా పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులోని యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో బెఫీ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్, రీజినల్ కార్యదర్శి జగన్నాథ్, కరీముల్లా, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనకు మద్దతు

విశాలాంధ్ర-అద్దంకి ; గత నాలుగు రోజులుగా తమ హక్కుల సాధన కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం ఏ.పి ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీస్ ఐక్యవేదిక నాయకులు, ఇతర ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. ఈసందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు, భీమా, ఉద్యోగ విరమణ బెనిఫిట్లను గత ఎన్నికలలో సీఎం ఇచ్చిన హామీ మేరకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షులు అంకం నాగరాజు,ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు,ఏ.పి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-అద్దంకి ; అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలను శుక్రవారం అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో మెయిన్ బజారులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరయోధుడు,సంఘసంస్కర్త అని, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో హరిజనులకు దేవాలయాల ప్రవేశం కొరకు పోరాడి విజయం సాధించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారిని తమిళులు అవమానపర్చడం చూసి సహించలేక ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసి అమరుడయ్యాడన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు,కార్యదర్శి చప్పిడి వీరయ్య,రోటరీ పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్, ఫుట్ బాల్ పోటీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక పెరిరా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో డిసెంబర్ 18,19వ తేదీలలో బాల బాలికలకు త్రో బాల్, ఫుట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.సుప్రసన్న తెలిపారు. స్కూల్ ఆవరణలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ త్రో బాల్ పోటీలలో 11జట్లు, ఫుట్‌బాల్ పోటీలలో 13 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే వివిధ జట్ల మధ్య పోటీల కోసం డ్రా నిర్వహించి పోటీ పడే జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జెరాడ్ పెరీరా, వైస్ ప్రిన్సిపల్ కె జయలక్ష్మి, జయశ్రీ, అరుణ, పీఈటీలు రాజీవ్, వంశీ, శాంతి వరప్రసాద్, ఉపాధ్యాయులు, వివిధ స్కూళ్ల వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇతరులకు సాయం చేయడమే నిజమైన క్రిస్మస్

విశాలాంధ్ర - కర్లపాలెం : నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే బైబిల్ వాక్యాన్ని బట్టి సమాజంలో ఇతరులకు సాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని రెవరెండ్ వి. ఇమాన్యుల్ తెలియజేశారు. మండలంలోని నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దైవ సేవకుల సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకంలో ఉన్న పాపమును అంతం చేయడానికి ఏసుప్రభు ఈ లోకంలో జన్మించాడని ఆయన గుర్తు చేశారు. మనకు ఉన్న దానిలో సహాయం చేయమని క్రీస్తు లేఖనం తెలియజేస్తుందన్నారు. అనంతరం 50 మంది దైవసేవకులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు కాగిత డేవిడ్, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

అమరజీవి జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎం ఎల్ సి, వైకాపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత మహనీయుడైన పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో కృషిచేసి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పోతుల సురేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, గుంటూరు మాధవరావు, ఉల్లిపాయల సుబ్బయ్య, అవ్వారు మోహన్, బుర్ల సుబ్బారావు, ఎంజీసీ మార్కెట్ చైర్మన్ రామ్ బ్రహ్మం, మరక చంద్ర, అవ్వారు ఆదినారాయణమూర్తి, మునగాల గిరిధర్, వైకాపా నాయకులు, ఆర్యవైశ్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌దాస్‌కు అవార్డు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని చిల్లరగొల్లపాలెం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కాగిత సుందర్ దాస్‌కు అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నారు. 2023వ ఏడాదికి గానూ ఢిల్లీలో జరిగిన 39వ కాన్ఫరెన్స్‌లో సుందర్‌దాస్‌కు అవార్డు ప్రధానం చేశారు. విద్యార్థి దశ నుండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవలు అందిస్తూ దళితుల అభున్నతికి విద్య, ఆధ్యాత్మిక రంగాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గానూ అవార్డు అందించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు సుందరదాస్‌కు అభినందనలు తెలిపారు.

ధనుర్మాస ప్రత్యేక పూజలు ప్రారంభం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లి శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధనుర్మాసం ప్రత్యేక పూజలను ప్రారంభించారు. ముందు స్వామివారికి జరిగే చతుర్దశ కలశ స్థాపనం ను భక్తులు నిర్వహించారు. అర్చకులు నారాయణం శ్రీనివాసచార్యులు నారాయణ వెంకట సందీప్ దీక్షిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణాలు గోవింద నామాలు భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతరం తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని ఏదుబాబులో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేశామని సిఐ పి.అక్కేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో సిఐ తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపట్నం శ్రీనివాసరావుకు ఉన్న అక్రమ సంబంధంను అడ్డుకున్నందుకు భార్య నిర్మల(54)ను హత్య చేయంట జరిగిందని తెలిపారు. 2023 మార్చి 18న హత్య చేసిన శ్రీనివాసరావు ఆత్మహత్యగా చిత్రీకరించారని తెలిపారు. పోస్టుమర్టమ్, ఫొరెన్సిక్ ప్రయోగశాల ద్వారా అందిన ధృవీకరణపత్రాలు ద్వారా హత్య అని నిర్ధారణ అయిందని, నిందుతుడును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామని సిఐ అక్కేశ్వరరావు తెలిపారు. వీరివెంట ఎస్సై వి.రవిశంకర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు పునరంకితం కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆయన 71వ వర్ధంతి శుక్రవారం స్థానిక బాపట్లలోని శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాంతీయ వైద్యశాలలో జరిగింది. ఆవరణలోని ఆయన విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే కోన రఘుపతి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి మూల కారకులు పొట్టి శ్రీరాములేనన్నారు. అంటరానితనం నివారణకు ఎన్నో ఉద్యమాలు చేశారని అస్పృశ్యత, అంటరానితనం నిర్మూలించాలని చిన్న వయస్సులోనే కంకణ బద్ధులయ్యారన్నారు. ఆలయాలలోకి అన్ని సామాజిక వర్గీయులను అనుమతించక పోవడంతో ఉద్యమాల వైపు ఎంతో ప్రభావితులయ్యారని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో రైల్వే ఉద్యోగం చేస్తున్నప్పటికి 25 సంవత్సరాలకే ఉద్యోగానికి రిజైన్ చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో మూడుసార్లు జైలుకు వెళ్లారని ఆయన తెలిపారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధీజీ మార్గంలో శాంతియుతంగా 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు. ఆయన పోరాటం, ఆశయ సాధనతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని అన్నారు. తెలుగు ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ నిజాయితీగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా పొట్టి శ్రీరాములు చేసిన కృషి వర్ణించలేనిదన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలన్నారు. పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సామాజిక న్యాయం, సామాజిక ధర్మంతో అంబేద్కర్ మార్గంలో ముఖ్యమంత్రి నడుస్తున్నారని కితాబిచ్చారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, బిసి సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి బి.అర్జునరావు, జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారిణి ఎస్.విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, పర్యవేక్షకులు రమేష్, అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ హెల్పర్లు, ఆశా వర్కర్ల పెండింగ్ సమస్యలపై డిసెంబర్ 7వ తేదీన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ యూనియన్లు జాయింట్ యాక్షన్‌గా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు. పట్టణంలోని ధర్నా చేస్తున్న అంగన్వాడి హెల్పర్లు,ఆశా వర్కర్లు దగ్గరకి వెళ్లి ప్రభుత్వం మూడు యూనియన్లను ఈనెల 11వ తేదీన కార్మిక నాయకులను చర్చలకు ఆహ్వానించి మాట్లాడిన తర్వాత సమస్యలు కొన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే కానీ వేతన పెంపుదల, వర్కర్ల ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు విషయమై ప్రతిష్టంబన జరిగిందన్నారు. ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ప్రధాన సమస్యలైన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలపై రాజకీయ వేధింపులు మానుకోవాలన్నారు. అదేవిధంగా సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, గ్రాడ్యుటి రూ.5 లక్షల తగ్గకుండా ఇవ్వాలని, రిటైర్ అయిన తర్వాత జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలకు, ప్రసవించిన బిడ్డతల్లులకు నాణ్యమైన పోషకపదార్థాలను ఇవ్వాలన్నారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించే వరకు ఏఐటీయూసీ నాయకత్వం అగ్రభాగాన ఉంటుందన్నారు. ఏఐటీయూసీ, జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ మట్లాడుతూ కార్మి కులందరూ ఐక్య ఉద్యమాల ద్వారా కలిసి సమస్యలు పరిష్కారానికి మీరందరూ కలిసికట్టుగా ఉండి సాధించు కోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. క్యాబినెట్ సమావేశంలో గత నాలుగు రోజుల నుండి చేస్తున్న అంగన్వాడీ, హెల్పర్లు, ఆశా వర్కర్ల ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవచూపి సమ్మెను నివా రించాలని ఏఐటీయూసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింద న్నారు. అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ధర్నాకి తాము ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి నిరవధికంగా ఆశా వర్కర్లు అంగన్వాడీలు హెల్పర్లు ధర్నా చేస్తున్న ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు.

అంగన్వాడీల నిరసనకు టీడీపీ మద్దతు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్నికలకు ముందు అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడిలు చేస్తున్న నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మదరాసీలుగా పిలువబడుతున్న తెలుగు జాతి ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఆమరణ నిరాహార దీక్షను చేసి అసువులు బాసి తెలుగు ప్రజల గుండెల్లో అమరజీవిగా సుస్థిర స్థానం సంపాదించుకున్న మహామనిషి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ రూపకర్త అని కొనియాడారు. మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన నియోజకవర్గంలోని పందిళ్లపల్లి, అక్కాయపాలెం, బచ్చులవారిపాలెం, కొత్తపేట గ్రామాల రైతాంగాన్ని పరామర్శించి, పంట పొలాలను సందర్శించారు. ప్రభుత్వం నుండి రైతులందరికీ నష్ట పరిహారం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. మండలం లోని ఈపురుపాలెం గ్రామంలో తెదేపా జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, నేపాలి సుబ్బారావు, యాత్రాకుల ప్రసాద్, షేక్ యాసిన్, అడక స్వాములు, షేక్ సుభాని, నాసిక వీరభద్రయ్య, గజవల్లి శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర-పర్చూరు: క్రీస్తు మార్గం అనుసరణీయని వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక రోటరీ భవనం నందు శుక్రవారం మండల గాస్పెల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ సమైఖ్య సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆమంచి మాట్లాడుతూ సమాజంలో శాంతి, సహనం, క్షమాగుణంతో జీవించాలని క్రీస్తు సందేశం అని తెలిపారు. కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దైవసేవలకులకు నూతన వస్త్రాలను అందించారు. అతిథిలను పూలాంకృతులను చేసి దుశ్శాలువాతో సత్కరించారు. వేడుకలలో ఏఎఫ్ఎల్‌సీ డైరెక్టర్ దాసరి లూథర్ శాస్త్రి, డాక్టర్ ఐ.బాబురావు, మెరుగోలు బెంజిమేన్, బిరుదు నాగేశ్వరరావు, పులిపాటి రవికుమార్, అసోసియేషన్ అధ్యక్షులు ఎం.షాలేమురాజు, ఉపాధ్యక్షులు బి.పాపారావు, కార్యదర్శి ఆర్.శాంతకుమార్, కోశాధికారి ఎం.శామ్యూల్‌జాన్, సంయుక్త కార్యదర్శి పి.శామ్యూల్‌పాల్, పీస్ కమిటీ ప్రతినిధులు, దైవసేవకులు ఉన్నారు.

ఫోటో: 15 పీసీఆర్ 1: కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆమంచి కృష్ణమోహన్

డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు శిక్షణ

విశాలాంధ్ర-పర్చూరు: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో స్థానిక బిఏఆర్ అండ్ టీపే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించటం జరుగుతుందని జిల్లా అధికారి ఇ.తమ్మాజీరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి అపైన విద్యార్థతలు ఉన్న నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వివరాల కొరకు పి.వినోద్‌కుమార్‌ను 6302764962 ద్వారా సంప్రదించాలని కోరారు.

ఎస్పీ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : సమాజవాది పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బడుగు,బలహీన, దళిత మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. దళిత అల్ప సంఖ్యాక మహిళలు, నిరుపేద అగ్రవర్ణాల అభ్యున్నతే ధ్యేయంగా అఖిలేష్ యాదవ్ కార్యక్రమాల రూపకల్పన అమలుచేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయో రోజులలో విస్తృత పర్యటనలు జరిపి సమాజవాది పార్టీ పటిష్టతకు గట్టి పునాది వేసే కార్యక్రమం రూపందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పడమర సత్రం గ్రామ పెద్ద కొమ్మనబోయిన వెంకట ఫణి కుమార్,గౌడ సంఘ నాయకులు,ఉప్పాల శ్రీనివాసరావు గౌడ్ ,మోర్ల చిన్న వెంకటేశ్వరావు, కందుల శ్రీకాంత్, అర్థశాస్త్ర అధ్యాపకులు కాంద్రు శరత్ కుమార్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ధూళిపూడి బసవయ్య , కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ కరీం,నూర్ భాషా నాగూర్ పాల్గొన్నారు.

పంట నష్ట అంచనాలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : తుఫాను ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న పంటల నష్టం అంచనాలు ఈనెల 18వ తేదీలోగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో పంట నష్టం అంచనాలు,ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల,గృహ నిర్మాణాలు తదితరు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల18 నాటికి తయారు చేసిన పంట నష్టం వివరాలు సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు.పంటనష్ట వివరాలపై రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలు ఈనెల 26 నాటికి పరిష్కరించాలన్నారు.జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వేమూరు, భట్టిప్రోలు, అమృత లూరుగృహ నిర్మాణాల పురోగతి లో మండలాల ఎంపీడీఓ ల పనితీరు బాగా లేదని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాల పనుల పురోగతిపై నిర్లక్ష్యం చేసే అధికారులకు సంజాయిషీ నోటిసులు ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. చీరాల మున్సిపాలిటీలో అర్బన్ హౌసింగ్ పనుల్లో కమిషన్ పనితీరు బాగా లేదన్నారు.జిల్లాలో ఓటర్ల నమోదు,తొలగింపులు, చేర్పులు కొరకు వచ్చిన అర్జీలను ఈనెల 25 తేదీ నాటికి విచారణ చేసి పరిష్కరించాలన్నారు. ఈ.వి.ఎం మిషన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శ్రీధర్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్.ఇ హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎంగా చేసుకుందాం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, విజన్ చాలా అవసరం ముఖ్యమంత్రి అయితేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుందని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని పిట్టలవానిపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిమ్మల్ని నా తోబుట్టువుగా భావించి ఇలా పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని ఆశీర్వదించి ఆదరించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం లో కరెంట్ చార్జీలు, చెత్త పన్ను వేయడంతో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానం టుతున్నాయని ఓటు తోనే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. అరాచక వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన అన్న క్యాంటీన్‌లను, సంక్షేమ పథకాలు అన్నింటినీ తిరిగి అందిస్తామని ప్రజలకు భరోసా ఇస్తున్నామన్నారు.పార్టీ అధికారంలోకి రాగానే పిట్టలవానిపాలెం మండలంను అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములుని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. పొట్టి శ్రీరాములు పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిబ్బందితో కలిసి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడడానికి మూలకారకులు పొట్టి శ్రీరాములు అన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి అస్పృశ్యత, అంటరానితనం, నిర్మూలించాలని చిన్న వయసులోనే కంకణ బద్ధులయ్యారన్నారు. ఆలయాల్లోకి అన్ని సామాజిక వర్గాలను అనుమతించకపోవడంతో ఉద్యమాల వైపు ప్రభావితులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య,టిపిఓ శ్రీలక్ష్మి, సర్వేయర్ శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యున్నతికి కృషి చేయాలి: జేడీ శీలం

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో పార్టీ విధానాలు దిశా నిర్దేశాలు పార్టీ నాయకులకు కార్య కర్తలకు సూచించారు. ఈ సందర్భంగా జేడీ శీలం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని గతంలో వీడిన నాయకులు అందరూ తిరిగి పార్టీలోకి రావడానికి అధిష్టానంతో మంతనాలు జరుపుతున్నారన్నారు. దేశంలో నిరంకుశ పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే ఇంటికి సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఎన్నికలు దగ్గర్లోనే ఉన్నాయని నాయకులు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీని ముందంజలో ఉంచాలన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా సుపరిపాలన అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేదని, యువతకు ఉద్యోగాలు లేవని పోలవరం ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. వీటన్నిటి కాంగ్రెస్ పార్టీ నిస్వార్థంగా పూర్తి చేస్తుందని పార్టీ క్యాడర్‌కు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో జేడీ శీలంను ఎంపీగా గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ నాయకులు వారంకి ఒక మీటింగ్ పెట్టి వార్డుల్లో గ్రామాల్లో ప్రజలకున్న సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కోసం,ప్రజలు కొరకు ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీని నామికున్న వారి సమస్యలను తప్పకుండ నెరవేరుస్తామన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంత పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి పార్టీని రాబోయే ఎన్నికలలో అధికారంలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లామైనార్టీ అధ్యక్షులు పఠాన్ రాజేష్, పర్చూరు నియోజకవర్గ నాయకులు తోట శివనాగేశ్వరరావు, చీరాల నాయకులు దేవరపల్లి రంగరావు, సంతనూతనపాడు నాయకుడు తుమ్మల సుబ్బారావు, వేమూరు నాయకులు వెంకటేశ్వరరావు, రేపల్లే కేశన రామ కోటేశ్వరరావు, అద్దకి సురేంద్ర, నాయకులు శ్రీపతి ప్రకాష్, తాడికొండ వెంకటేశ్వర్లు, తోట శివానాగేశ్వరావు, రవి, దండు రేణుక, చింతా బాబురావు, బక్కా రోశయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టి పెడితే మంచి ఫలితాలు

విశాలాంధ్ర -బాపట్ల : ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు వినతి పత్రాల ద్వారా మా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులంతా తమ విధులపట్ల దృష్టి సారించి, ఇష్టంగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఉద్యోగుల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే దిశగా అధికారులు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు సమర్థంగా విధులు నిర్వహించేలా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతినెల మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ జరుగుతుందని, ఉద్యోగులు ఎవరైనా ధైర్యంగా తమ సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. ఉద్యోగుల సర్వీస్ విషయాలలో ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను వారికి ఎప్పటికప్పుడు అందేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ కె.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

న్యాయ సేవల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలకు న్యాయ సేవలు సలహాల కోసం కార్యాలయం ఏర్పాటు చేయటం శుభపరిణామం అని గుంటూరు బార్ అసోషియేషన్ మాజీ ప్రసిడెంట్ గొర్రెముచ్చు శాంతకుమార్ తెలిపారు. బాపట్ల డీఎస్పీ కార్యాలయంలో వెళ్లే రోడ్డులో ఆఫీసర్స్ క్లబ్ ఎదురు అడ్వకేట్ దుండి కనకారెడ్డి ఏర్పాటు చేసుకున్న న్యాయ సేవల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ విల్సన్ మాట్లాడుతూ దుండి కనకారెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చి సామాన్య ప్రజలకు న్యాయ సలహాలు సేవలు అందించేందుకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం శుభపరిణామం అన్నారు. బాపట్ల బార్ అసోషియేషన్ ప్రసిడెంట్ భీమా లీలాకృష్ణమూర్తి,సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జెబీ శ్రీధర్, అడ్వకేట్‌లు కళ్లం హరినాథరెడ్డి, బాషా, టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ, బీఎస్ఆర్ యాదవ్, మాదా సుబ్రమణ్యం తదితరులున్నారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందంతో హడావిడిగా పేదలను ఇబ్బంది పెట్టే ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-27/2023ను తక్షణమే రద్దు చేయాలని బాపట్ల బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. స్థానిక బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023పై నిర్వహించిన సమీక్షా సమావేశానికి బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురామ్, నల్లమోతు సుబ్బారావు, నందనవనం ప్రసాదరావు, విన్నకోట సత్య ప్రసాద్, జడ్. భాషా, రామినేని వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణల తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ముక్తకంఠంతో ప్రజలందరినీ కలుపుకొని వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తూ యాక్ట్- 27/2023 రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ న్యాయవాదులు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం కార్యవర్గ సభ్యులందరితో చర్చించి ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు కోర్టు విధులను బహిష్కరించి పోరాటాన్ని ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-27/2023 రద్దు చేసే వరకు సాధిస్తామన్నారు.ఉపాధ్యక్షుడు బిల్లా కమల్ కుమార్ సమావేశానికి హాజరైన న్యాయవాదులు ధన్యవాదాలు తెలిపారు.

అన్ని వర్గాలకు జగన్ సమన్యాయం

విశాలాంధ్ర - చీరాల : సమాజంలో అన్నీ వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ సామాజిక సమీకరణలతో ముందుకు వెళ్తున్నారని 2024లో మరొక సారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని వైఎస్సార్సీపీ చీరాల పట్టణ-1 అధ్యక్షుడు కొండ్రు బాబ్జీ, శ్రీ కామాక్షి హాస్పిటల్ అధినేత తాడివలస దేవరాజు అన్నారు. క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన పలువురికి స్థానం కల్పిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిటీలో అవకాశం కల్పించినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డికి,వైసిపి అధిష్టానంకు, చీరాల వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కమిటీ జోనల్ ఇన్చార్జిగా పట్టెం డేవిడ్ మనోహర్,రాష్ట్ర మైనారిటీ సెక్రటరీగా మోపర్తి మెరిటమన్ సరళను నియమించారు. ఈ సందర్భంగా చీరాల దండుబాటలోని మనోహర్ ఆఫీస్ లో అభినందన సభ ఏర్పాటు చేసి మనోహర్‌ను పలువురు అభినందించి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రూప సుమా,పాస్టర్ రాజేష్,పట్టెం చక్రవర్తి,డాక్టర్ శామ్యూల్, పాస్టర్ విలియమ్,పెర్లి నాని, డాక్టర్ ఆగస్టిన్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బల్లికురవ : గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె విరమింపజేసి వారి న్యాయమైన కోరికలను తక్షణమే ప్రభుత్వ పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు ముస్తఫా డిమాండ్ చేశారు.సంతమాగులూరు మండలంలో గత మూడు రోజుల నుండి అంగన్వాడీలు చేస్తున్న ధర్నాకు శుక్రవారం స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయబద్ధమైన కోర్కెలను కనీస వేతనం రూ. 26 వేల ఐదు లక్షల గ్రాడ్యువిటీ అంతర్గత ప్రమోషన్లు అంగన్వాడీ సెంటర్లకు 2017 నుండి ఆర్థిక మొత్తాలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని వారి డిమాండ్ల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు కోటి వెలుగొండ రెడ్డి ప్రతాప్ రెడ్డి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

శ్రీయుత ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో...

E.P. No. 697/2019

A.C.P. No. 1114/2018

M/s. INDUSIND BANK, Chennai Rep. by its G.P.A. cum Executive (Legal) Boosi Manoj Kumar

.....Decree Holder

Vs

1. MUSULURI PADMAVATHI
2. SADINENI ANJANEYULU

.....J. Drs.

పై తెలిపిన కోర్టులో డి.హెచ్.ఆర్. బ్యాంకు అవార్డు బాకీని రాబట్టుకొనుటకై పై నెంబరు గల ఇ.పి.ని పై తెలిపిన 1వ జె.డి.ఆర్. పై దాఖలు చేయగా, సదరు కోర్టు వారు క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తేది. 02-01-2024న వేలం జరుపుటకై ఉత్తర్వులు జారీ చేసి యుండిరి. కావున, సదరు స్థిరాస్తి వేలంలో పాల్గొనదలచిన వారు సదరు కోర్టు వారి ఎదుట తేది. 02-01-2024న ఉదయం 10 గంటలకు హాజరు కాగలరు.

షెడ్యూలు:

ప్రకాశం జిల్లా, మార్కాపురం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఏరియా - అద్దంకి సబ్-రిజిస్ట్రార్ ఏరియాలో చేరిన, బొడ్డువానిపాలెం మజరా, మేదరమెట్ల గ్రామం - సర్వే నెం. 954/B ఎ. 1-50 సెంట్లు లేక 0.606 హెక్టార్ల విస్తీర్ణం గల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : పొలిమేర, దక్షిణం : నలమోతు నాగేంద్రమ్మ, బండారు హనుమంతరావు గార్ల భూములు వగైరాలు, పడమర : మంగమూరి సుబ్బారావు మరియు వల్లమూడి శ్రీను గార్ల భూములు, ఉత్తరం : బండారు సాంబశివరావు గారి భూమి.

డి.హెచ్.ఆర్.విలువ: రూ. 5,00,000/-లు

అమీనా విలువ : రూ. 30,00,000/-లు

వేలం తేదీ : 02-01-2024

తదుపరి హియరింగు తేదీ: 08-01-2024

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు: **పసుమర్తి శ్రీధర్,** M.B.A.,B.L.

డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

ఒంగోలు.